## ఏఐటీయుసి కార్యాలయంపై బాధితులను ఉసిగొల్పారు

ఏఐటీయుసి యూనియన్ వ్యతిరేకులపై మండిపడ్డ సీతారామయ్య




వివరాలు మెయిన్‌లో...


# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 10 సెప్టెంబరు, 2025 | పేజీలు :08


### ప్రజా ప్రభుత్వంలో

# యూరియా కష్టాలు

## అర్ధరాత్రి నుంచే నిరీక్షిస్తున్న రైతులు



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** ప్రజా ప్రభుత్వంలో రైతులకు తప్పని యూరియా కష్టాలు. ప్రజా ప్రతినిధులు పత్రిక సమావేశాలలో యూరియా కష్టాలు లేవని సరిపడా యూరియా సరఫరా చేస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం తప్ప సరిపడా యూరియా సరఫరా చేయడం లేదని రైతులు ప్రజాప్రతినిధుల పై విమర్శలు చేస్తున్నారు. జగిత్యాల మండలంలో యూరియా కొరతతో రైతుల కష్టాలు ఇంతా అంతా కాదయ్యా అనే విధంగా ఉంది. యూరియా పై అధికారుల అంచనా లోపమా రైతుల దృరదృష్టమా తెలియదు కానీ దేశానికి అన్నం పెట్టే రైతున్న మాత్రం పంట పండించడానికి నానా అవస్థలు పడుతున్నారు. రైతులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల రూరల్ మండలంలోని లక్ష్మి పూర్ గ్రామంలోని రైతు పరస్పర సహాయ సహకార సంఘంకు యూరియా స్టాక్ వస్తుందని సోమవారం రాత్రి 11 గంటల నుంచి లైన్ లో ఆధార్ కార్డు, పాస్ పుస్తకాలు జీరాక్స్ కాపీలపై బండరాళ్లు పెట్టీ అర్ధరాతి నుంచి తిండి తిప్పలు మని నిరీక్షిస్తున్నమని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం ఉదయం నుంచి యూరియాను ఇస్తున్నారని లక్ష్మి పూర్ గ్రామ రైతులే కాకుండా జగిత్యాల మండలం చుట్టు పక్కల గ్రామాల రైతులు, గొల్లపల్లి మండలంలోని గ్రామాల రైతులు కూడా వచ్చి సోమవారం రాత్రి నుంచి ఇక్కడే ఉన్నామని యూరియా కొరతతో చుట్టు పక్కల గ్రామాలు, మండలాలకు వెళ్ళి కుడు నీరు లేకుండా లైన్ లో ఉన్నా కూడా తమ పిల్లలకు సరిపడా యూరియా దొరకడం లేదని, అర్ధరాత్రి నుంచి వంద మందికి పై రైతులు క్యూ లైన్ లో ఉంటున్నామన్నారు. లక్ష్మి పూర్ రైతు పరస్పర సహాయ సహకార సంఘంకు యూరియా స్టాక్ వస్తుందని తెలిసిన వెంటనే వచ్చామని, అర్ధరాత్రి నుంచి సంఘం మెట్లపైనే కూర్చొని ఉన్నామని రైతన్నలు వాపోతున్నారు. ఇకనైనా ప్రభుత్వం, జగిత్యాల జిల్లా, మండల అధికారులు స్పందించి రైతున్నాలకు సరిపడా యూరియా సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.



## ప్రజల్లో చైతన్యం నింపిన కాళోజీ

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**ప్రజాపక్షం/కరీంనగర్:**ప్రజాకవి కాళోజీ నారాయణరావు తన కవిత్వం, రచనల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో పద్మవిభూషన్, ప్రజా కవి కాళోజీ నారాయణరావు 111వ జయంతి ఉత్సవాలను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్‌లు కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాళోజీ తన కవితలు, రచనల ద్వారా ప్రజల్లో స్పూర్తి నింపారని, ప్రజా అవసరాల కోసం నిరంతరం కృషి చేశారని అన్నారు. తెలంగాణ బాష, సాహితీ సేవకు అంకితమయ్యారని, అణచివేత, అన్యాయాలపై ధిక్కార స్వరం వినిపించారని అన్నారు. కాళోజీ మార్గాన్ని అనుసరించి ప్రజలకు సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, ఇతర జిల్లా అధికారులున్నారు.

### మహిళా సంఘాల సభ్యులు

## ఆర్థికంగా వృద్ధి చెందాలి

ఇందిరా మహిళా శక్తి కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాల ఏర్పాటు చేసుకునే అవకాశం పొందిన మహిళలు పకడ్బందీగా వ్యాపారం చేసుకొని ఆర్థికంగా వృద్ధి చెందాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు.



వివరాలు మెయిన్‌లో...

### విద్యారంగంలో నిజామాబాద్‌ను

# అగ్రభాగాన నిలుపుదాం



## గురుపూజోత్సవంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి పిలుపు



**ప్రజాపక్షం/నిజామాబాద్ :**ఉపాధ్యాయ వృత్తికి మించిన వృత్తి సమాజంలో మరేది లేదని విద్యార్థులకు నాణ్యమైన వి ద్యనందిస్తూ జిల్లాను విద్యారంగంలో అగ్రభాగాన నిలుపుదామని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఉపాధ్యాయులకు పి లుపునిచ్చారు. సమాజ నిర్మాణంలోఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనందున అంకిత భావంతో బాధ్యతాయుత ంగా విధులు నిర్వర్తిస్తూ గురువు స్థానానికి ఉన్న గౌరవాన్ని మరింతగా ఇనుమడింపజేయాలని హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం కాన్ఫరెన్స్ హాల్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవరం గురు పూజోత్సవం నిర్వహించారు. డిఇఒ అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే భూపతిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవ్వ గా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ అంకిత్ పా ల్గొని జ్యోతి ప్రజ్వలన గురుపూజోత్సవానికి శ్రీకారం చు ట్టిన మీదట మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చి త్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లాస్థాయిలో ఉత్తమ టీచర్లుగా ఎంపికైన 40 మ ంది ఉపాధ్యాయులను ముఖ్యఅతిథుల చేతుల మీదుగా శాలువలు, జ్ఞాపికలను బహుకరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులు ఎంతో మెరుగైన బోధనా సా మర్థ్యం, నైపుణ్యాలు కలిగి ఉన్నారన్నారు. వారి సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ ప్రభు త్వ బడులలో చదివే పేద కుటుంబాల పిల్లలకు కూడా నా ణ్యమైన విద్యనందించాలనే బృహత్ సంకల్పంతో సిఎం రేవంత్ అ మ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా కోట్లాది రూ పాయలను వెచ్చిస్తూ పాఠశాల్లో మౌలిక సదుపాయాలు మె రుగుపరుస్తున్నారన్నారు. జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను స్పెషల్ అవార్డు విభాగంలో ఘనంగా సన్మానించామన్నారు.ఆ యాపాఠశాలలప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న ఎల్లంకి రజనీ దేవి



**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్:**ద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌కు చెందిన ఎల్లంకి రజనీ దేవికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును కలెక్టర్ కోయ శ్రీహర్ష మరియు డిఇఒ మాధవి అందజేసి ఘనంగా శాలువాతో సత్కరించారు. సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా ప్రైవేట్ టీచర్స్ విభాగం నుండి ఎల్లంకి రజినీ దేవి గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న ఉపాధ్యాయ సేవలను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎల్లంకి రజనీ దేవి సేవలను కలెక్టర్ కోయ శ్రీహర్ష మరియు డిఇఓ మాధవి అభినందించారు కాగా ఎల్లంకి రజనీదేవికి అవార్డు దక్కడం వల్ల ఎల్లంకి శ్రీనివాస్ ,మిత్రులు, శ్రేయోభిలాషులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## దేవాలయానికి గ్రానైట్ విరాళం



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఉన్న హనుమాన్ దేవాలయ నిర్మాణానికి గ్రానైట్ విరాళంగా కేంద్రహోం శాఖ సహాయమంత్రి కరీంనగర్ ఎంపి బండిసంజయ్ ఇచ్చినట్లుగా బిజెపి మండల శాఖ ఉపాధ్యక్షులు దాసరిగణేష్ మీడియా ప్రకటనలో తెలిపారు.మంగళవారం 620 ఫీట్లు గల గ్రానైట్ వితరణ చేసినందుకు పోతిరెడ్డిపల్లి గ్రామస్థులు గ్రామశాఖ నాయకులు హర్షం వ్యక్తం చేశారు .కార్యక్రమంలోబిజెపి బూత్ అద్యక్షులు కిషోర్,సంతోష్,వినోద్,తిరుపతి తదీతరులున్నారు.

## 13న జాతీయ మెగా లోక్ అదాలత్

### జిల్లా ఎస్‌పిఅశోక్‌కుమార్

**ప్రజాపక్షం/జగిత్యాల:** ఈనెల 13న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో క్రిమిన్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ , విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, డ్రంక్ అండ్ డ్రైవ్ పెట్టిన కేసులు తదితర రాజీపడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీపడాలని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ సూచించారు. రాజీమార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని సమయాన్ని డబ్బులను వృధా చేసుకోవద్దని జ్యూడిషయల్ డిపార్ట్‌మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీసు అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్‌లు, పోలీస్ సిబ్బంది రాజీపడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిచి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని తెలిపారు.

# లింగ నిర్ధారణ చట్టంపై అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మం డలంలోని ఖమ్మంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సం దరెల్లి గ్రామంలో డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ (డి సిపియు) నషాముక్త్ భారత్ ఆధ్వర్యంలో లింగ నిర్ధారణ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పిల్లల రక్షణ చట్టాల గురించి అవగాహన కలి ంచారు. మహిళల, బాలల హక్కులు ఈ కార్యక్రమంలో ఆడపిల్లల సంరక్షణ, లింగ నిర్ధారణ, అంటరానితనం, బాలల హక్కులు మరియు చట్టాలు, మహిళల హక్కులు గురించి వివరించారు. *బేటీ బచావో బేటీ ప డావో* ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించా రు, ఇది ఆడపిల్లలను రక్షించడం, వారికి విద్యను అందించడం లక్ష్య ంగా పెట్టుకుంది. *బాల్య వివాహాల నివా ర ణ:* బా ల్య వివాహాలను నివారించడానికి తీసుకున్న చర్యలు మరియు చట్టాల గురించి తెలియజేశారు. *సహాయక సేవలు:* అ ంగన్‌వాడీ సేవలు, చైల్డ్ హెల్ప్‌లైన్, స ఖి సేవలు, సీనియర్ సిటిజన్లకు సంబంధించిన సహాయక సేవల గురించి కూడా వివరించారు. *చట్టాలు, నేరా లు* పని ప్రదేశాల్లో మ హిళలపై జరుగుతున్న దాడుల కు సంబంధించిన చట్టం, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నివారణ, అత్యవసర సమయాల్లో ఉపయోగపడే హెల్ప్‌లైన్ నెంబర్ల గురించి అవగాహన కల్పించారు.శ్యామల (సోషల్ వర్కర్), శ్రావణ్ (అవుట్‌రీచ్ వర్కర్), నషముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల,సతీష్, హరీష్ (చైల్డ్ హెల్ప్‌లైన్ సూపర్‌వైజర్), అంగన్‌వాడీ టీచర్ తిరుమ ల,ఆశా వర్కర్‌సరిత, ఆసుపత్రి సిబ్బంది, తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఫర్టి లైజర్ దుకాణలపైన చర్యలు



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:**పెద్దపల్లి మండలం లోని వివిధ ఫర్టీ లైజర్ దుకాణాల్లో కృత్రిమ యూరియా కొరత సృష్టించి రైతులని తీవ్రమైన ఇబ్బందుల కు గురి చేస్తున్నారని సిపిఐ పెద్దపల్లి జిల్లా నాయకులు బాలసాని లెనిన్ అన్నారు మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారికి కి వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ 290 దొరికే యూరియా బస్తా ని కృత్రిమ యూరియా కొరత సృష్టిస్తూ బ్లాక్ లో 350 నుండి 450 వరకు అమ్ముతు మళ్ళీ వేరొక దానికి లింక్ పెట్టి రైతుకు అవసరం లేని వాటిని కచ్చితంగా కొనుగోలు చేపిస్తూ వచ్చిన డబ్బుని సొమ్ముచేసుకుంటున్నారని మండిపడ్డారు. అనేకమైన ఫర్టీ లైజర్ షాపుల్లో నకిలీ విత్తనాలు అ మ్మిన పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని దీని వలన అనేక గ్రామల్లో చా లా మంది యువ రైతులకు పంట నష్టం వాటిల్లిందని, తక్షణమే అధికారులు స్పందించి క్షే త్రస్థాయిలో విచారణ జరిపించి రైతులను మోసం చేసే ఫర్టీ లైజర్ దుకాణ సముదాయ లపైనచర్యలుతీసుకోవాలనిడిమాండ్ చేశారు.

# తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు

### కలెక్టర్ ఆధ్వర్యంలో నివాళులు



**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** జగిత్యాల జిల్లా సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో ప్రజాకవి, పద్మవిభూషణ్, స్వాతంత్ర్య సమరయోధుడు సామాజిక కార్యకర్త కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజాకవి కాళోజి సేవలు తెలంగాణ ఉద్యమానికి చేసిన కృషి, ఆయన రచనలు తెలంగాణ సంస్కృతి స్వేచ్ఛ, సమానత్వాన్ని ప్రతిబింభించయాన్నారు. తెలుగు భాషా మాధుర్యం, సంపద, సంస్కృతి కలిగిన భాష అని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కాళోజి జయంతి సందర్బంగా ప్రతియేటా సెప్టెంబర్ 9న భాషా దినోత్సవ జరుపుకుని రాష్ట్రానికి చెందిన సాంస్కృతిక కళాకరులను గుర్తించి ప్రభుత్వం పురస్కారలు అందిస్తుందని తెలిపారు. తెలుగు భాషపై అమితమైన ప్రేమను కలిగినటువంటి కాళోజి ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ అధికారణి జి.సునీత, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్, డిపివో మదన్మోహన్ తోపాటు పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు

# గ్రంథాలయంలో కనీస సౌకర్యాలు కల్పించండి

### సిపిఎం మండల కార్యదర్శి కల్లేపల్లి అశోక్



**ప్రజాపక్షం/పెద్దపల్లి:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో నిరుద్యోగ యువతీ యువకుల కోసం కనీస సౌకర్యాలు కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి కల్లేపల్లి అశోక్ అన్నారు.పెద్దపల్లి జిల్లా ఏర్పడి 10సంవత్సరాల కావస్తున్న ఇప్పటి వరకు జిల్లాలో నూతన గ్రంథాలయం నిర్మాణం చేయలేదని ,గత ప్రభుత్వం 10 సంవత్సరాలు నిర్లక్ష్యం చేసిందనీ ,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడుస్తున్నా గ్రంధాలయం నిర్మించడంలో నిర్లక్ష్యం చేస్తుందనీ ,సరైన గ్రంధాలయ భవనం లేకపోవడం తో అనేకమంది నిరుద్యోగు ఇబ్బందులు పడుతున్నారనీ ,ఇప్పుడు ఉన్న గ్రంధాలయలో భవనం పెచ్చులు ఊడి కింద పడుతున్నాయనీ ,టాయిలెట్స్ సరిగ్గా లేవని ,మంచినీళ్లు సౌకర్యం లేక పక్క భవనం నుండి నీళ్లు తీసుకొని కాలం గడుపుతున్న నిరుద్యోగు గ్రంధాలయం చుట్టూ పిచ్చి మొక్కలతో నిండిపోయి ఉన్న పరిస్థితిఉందనీ ,గ్రంథాలయానికి వెళ్లే దారిలో వర్షాల కారణంగా ఒక పెద్ద గుంత ఏర్పడిందని,దాన్ని పూడ్చే ప్రయత్నం కూడా గ్రంధాలయ సిబ్బంది చేయకపోవడం నిరుద్యోగుల పట్ల ప్రభుత్వానికి సంబంధిత అధికారులకు ఉన్న నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుందనీ వెంటనే నూతన గ్రంధాలయం నిర్మించి అందుబాటులో కి తేవాలనీ డిమాండ్ చేశారు.ప్రభుత్వం నూతన గ్రంధాలయం నిర్మాణానికి నిధులు విడుదల చేసిన కూడా అధికారులు నిర్లక్ష్యం కారణంగా గ్రంధాలయం నిర్మాణం చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యమే కారణమని, వెంటనే ప్రభుత్వం, సంబంధిత అధికారులు గ్రంధాలయం నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సభ్యులు సిపెల్లి రవీందర్, నాయకులు జిల్లాల ప్రశాంత్, సూరజ్, రాజు, మణిరత్నం, అనిల్,రామచరణ్, తదితరులు పాల్గొన్నారు.

## సిసిఐని సందర్శించిన అడిషనల్ కలెక్టర్



**ప్రజాపక్షం/రామడుగు:**రామడుగు మండలం దేశరాజుపల్లిలో ప్రశాంత్‌భవన్ ఎన్జీవో నిర్వహిస్తున్న చైల్డ్ కేర్ ఇన్సిట్యూషన్(సిసిఐ)ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సందర్శించారు. ఈ ఇన్సిట్యూషన్‌లో ఉన్న పిల్లలతో మాట్లాడి వారికి ఎన్‌జివో కల్పించిన సౌకర్యాలు, అందిస్తున్న ఆహారం, విద్య, ఆరోగ్యం వంటి కనీస సేవలను అడిగి తెలుసుకున్నారు. పిల్లల భద్రతకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. ఇక్కడ ఉంటున్న అర్హులైన పిల్లలకు పింఛన్ మంజూరు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని అధికారులను ఆదేశించారు. సిసిఐ నిర్వహణలో అన్ని నిబంధనలు తప్పక పాటించాలని ఆదేశించారు. పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వ అధికారులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. ఆమె వెంట జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సిడబ్ల్యుసి చైర్‌పర్సన్ ధనలక్ష్మి , డిసిపివో పర్వీన్, డిస్ట్రిక్ ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ సాజిత, మానసిక నిపుణులు పృథ్వి, డాక్టర్ రమేష్, పివో ఇసి శాంత, ఎన్‌జిఒ ప్రతినిధి రమాదేవి, సిసిఐ ఇంచార్జ్ బాల సంజీవని పాల్గొన్నారు.

## కంప్యూటర్ శిక్షణను సద్వినియోగ పరుచుకోండి

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** నేస్తం ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎలిగేడు మండల కేంద్రంలో కంప్యూటర్ సర్టిఫైడ్ కోర్సును విద్యార్థులు, గృహిణిలు,,నిరుద్యోగులు సద్వినియోగపరుచుకోవాలని ట్రస్ట్ అధ్యక్షుడు కట్ల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి వీరగోని లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. అతి తక్కువ రుసుముతో డిప్లొమా ఇన్ కంప్యూటర్ అప్లికేషన్స్ (డిసిఎ)లో విలువైన నైపుణ్యాలను పెంపొందించేందుకు శిక్షణ ఇస్తున్నామని వారు అన్నారు.45 రోజుల కాల వీధిలో వేయి రూపాయల రుసుముతో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. నా నేస్తం ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం, రైతు వేదిక దగ్గర, ఎలిగేడ్ నుండి లాలపల్లి రోడ్డులో ప్రతి రోజు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 4 గంటల వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.మరిన్ని వివరాలకు ట్రస్ట్ అధ్యక్షుడు కట్ల సత్యనారాయణ: 9246934929నెంబరును సంప్రదించవలసిందిగా కోరారు.

## క్రిసెంట్‌లో ఎస్‌జిఎఫ్ జోనల్ స్థాయి క్రీడా పోటీలు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:**పెద్దపల్లి సుభాష్ నగర్ క్రీసెంట్ పాఠశాలలో మంగళవారం ఎస్జీఎఫ్ జోనల్ స్థాయి క్రీడా పోటీలను డిఈఓ మాధవి, సిఐ ప్రవీణ్ కుమార్, క్రిసెంట్ స్కూల్స్ చైర్మన్ అయాజ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సిఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ క్రీడలతో గ్రామీణ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు ఎదగవచ్చని, ఆర్చరీ విభాగానికి చెందిన చికితను ఉదహరించారు. డిఈఓ మాధవి మాట్లాడుతూ జీవితంలో చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యపాత్ర వహిస్తాయని వివరించారు. క్రీడలు విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధికి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సురేందర్, క్రిసెంట్ హై స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ జమీరుద్దీన్, ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, డివైఎస్ఓ ఏ. సురేష్, ఎస్జిఎఫ్ సెక్రటరీ కే.లక్ష్మ ణ్, పిఈటి సంఘం అధ్యక్షులు డాక్టర్. వేల్పుల సురేందర్, పెట టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు శోభ, మండల కన్వీనర్లు శైలజ, కుమారస్వామి, సౌజన్య, క్రిసెంట్ హైస్కూల్స్ పిఈటిలు రాజేందర్, మోహన్, నజీమ్ పాల్గొన్నారు.

## ఎస్‌పిని కలిసిన క్రీడాకారులు

**ప్రజాపక్షం/జగిత్యాల:**జగిత్యాల జిల్లా ఎస్‌పిఅశోక్‌కుమార్‌ను మంగళవారం జిల్లాకేంద్రానికి చెందిన పలువురు క్రికెట్ క్రీడాకారులు మార్యదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో సెప్టెంబర్ 21 నుండి 28 వరకు నిర్వహించే జగిత్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోస్టర్‌ను జిల్లాఎస్‌పిఅశోక్‌కుమార్ ఆవిష్కరించారు. అనతంరం ఎస్పీ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా జగిత్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్ ను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు యాకుబోద్దీన్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్

**ప్రజాపక్షం/చొప్పదండి:**రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల కార్యచరణలో భాగంగా మంగళవారం మున్సిపల్ కమిషనర్ కె.నాగరాజు ఆధ్వర్యంలో ఎన్టిఆర్ చౌరస్తా వద్ద వీధి వ్యాపారస్తులు ఫుడ్ ఫెస్టివల్, మహిళా సంఘాలు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ వీధి విక్రయదారులు, మహిళ సంఘాల సభ్యులు పాల్గొని తయారు చేసిన వంటకాలు, తినుబండారాలు ప్రదర్శించారు. స్వచ్ఛత కాంపిటీషన్‌లో పాల్గొని గెలుపొందిన జడ్‌పిహెచ్‌ఎస్ స్కూల్ విద్యార్థులకు ఎస్ఐ నరేష్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. మెప్మా ఆర్‌పిలు స్వచ్ఛత , తడిపొడి చెత్త పై ప్రజలకు అవగాహన కల్పించి కార్యక్రమం విజయవంతం చేసినందుకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. డిటి శ్రీనివాస్, మెప్మా జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ మేడి శ్రీవాణి, టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ ఎం.అనిత, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ ఎస్. శివాణి తదితరులున్నారు.

## ప్రెస్‌క్లబ్ నిర్మాణ పనులు ఎంపిడిఓ పరిశీలన

**ప్రజాపక్షం/గంగాధర:**గంగాధర మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణ పనులను మంగళవారం ఎంపిడిఓ దమ్మని రాము, ఎంపివో గౌరీ రమేష్‌లు పరిశీలించారు. మండల కేంద్రంలో ప్రెస్‌క్లబ్ నిర్మాణ పనులు పూర్తయితే ప్రెస్‌మీట్‌లు పెట్టడానికి అనువుగా ఉంటుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో భవన నిర్మాణ పనులు చేస్తున్నట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జారతి రాజిరెడ్డి తెలిపారు. ప్రెస్ క్లబ్ నిర్మాణానికి ప్రత్యేక చొరవ చూపుతున్న ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రాజిరెడ్డి, సభ్యులను ఎంపిడివో, ఎంపివో అభినందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జిల్లెల్ల లచ్చయ్య తదితరులున్నారు.

## గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ చేతివ్రాత పోటీలు

**ప్రజాపక్షం/శంకరపట్నం:**మండలంలోని కేశవపట్నం మోడల్ స్కూల్ విద్యార్థులకు గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్టు హుజురాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు చేతివ్రాత పోటీలు నిర్వహించారు. మంచి నైపుణ్యం ప్రతిభ కనబరిచిన 20 మంది విద్యార్థులను అభినందిస్తూ శంకర్ నారాయణ వారికి డిక్షనరీలు అందజేశారు. కార్యక్రమంలో గంగిశెట్టి జగదీశ్వర్, కె.ప్రభాకర్, అధ్యాపక బృందం, విద్యార్థులున్నారు.

## ఇల్లందకుంటలో ఎస్‌జిఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:**ఇల్లందకుంట మండల స్థాయి ఎస్‌జిఎఫ్ అండర్ 14, 17 బాలబాలికల ఆటల పోటీలు సిరిసేడు ఉన్నత పాఠశాల ప్రాంగణంలో అట్టహాసంగా ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా స్పెషల్ ఆఫీసర్ కాశిరెడ్డి, జమ్మికుంట పట్టణ సిఐ లక్ష్మీ నారాయణ, మండల రెవెన్యూ ఆఫీసర్ , మండల విద్యాధికారి, మండల ప్రెసిడెంట్ రాములు, మండల ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ సత్యనారాయణ, ఫిజికల్ డైరెక్టర్ ఉమాదేవి, రమేష్, సంపత్, కెజిబివి పిఈటి రజిత, విద్యార్థులు 200 మంది క్రీడల్లో పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్, తదితరులున్నారు.

## వెంకట్రావుపల్లి గ్రామంలో 144 సెక్షన్ అమలు

✲ ఐకెపి స్థలం కోసం రోడ్డెక్కిన గ్రామస్థులు



**ప్రజాపక్షం / ముస్తాబాద్:** మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో మంగళవారం అత్యవసర పరిస్థితుల్లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు పోలీసులు బిఎన్ఎస్ సెక్షన్ 163(144 సెక్షన్) విధించారు. స్థానికులు అందించిన వివరాల ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో వెంకట్రావుపల్లి గ్రామంలో నివసిస్తున్న ఒక వర్గానికి అప్పటి ప్రభుత్వం సర్వే నెంబర్ 798లో కొంత భూమిని కేటాయించింది. కానీ సదరు వర్గానికి చెందిన వాళ్లు తమకు కేటాయించిన భూమిలో వ్యవసాయం చేసుకోలేకపోయారు. దీంతో ఆ భూమిని వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన రైతులు పంటలు ఆరబోసుకోవడానికి ఐకెపి సెంటర్‌కోసం వాడుకుంటున్నారు. అయితే ఆ భూమిని అప్పటి ప్రభుత్వం మాకు ఉపాధి కోసం కేటాయించింది. కావున మాకు చెందిన స్థలంలో ఐకెపి సెంటర్ నిర్వహించకూడదని ఆ వర్గానికి చెందిన వారు భీష్మించుకుని కూర్చుకున్నారు. అయితే ఆ భూమిలో గత పది సంవత్సరాల నుండి పంట వేయడం లేదని, అందుకే దాన్ని ఐకెపి సెంటర్‌గా వాడుకుంటున్నామని గ్రామస్థులు చెబుతున్నారు. ఐకెపి సెంటర్‌కు ఉన్న సర్వే నెంబర్ 798లో మరింత ప్రభుత్వ భూమి ఉందని, ఆ భూమిలో వ్యవసాయం చేసుకోవడానికి గ్రామస్థులు సహకరిస్తామని చెప్పిన వినకుండా ఆ వర్గం వారు నిరసనలకు దిగారంటున్నారు. ఐకెపి సెంటర్‌కోసం గ్రామస్థులు తప్పనిసరి పరిస్థితిలో రోడ్డు ఎక్కాల్సి వచ్చిందని వాపోతున్నారు. ఏది ఏమైనప్పటికి సమస్యను ఆదిలలోనే నివారించడంలో రెవెన్యూ సిబ్బంది ఫెయిల్ అయిందని చెప్పవచ్చు. సమయానికి పోలీసులు తమ సమయస్ఫూర్తిని ప్రదర్శించి శాంతిభద్రతలను కాపాడారు అనడంలో సందేహం లేదని గ్రామస్థులు పేర్కొన్నారు.

## విద్యార్థులు ప్రణాళిక ప్రకారం పరీక్షలకు సిద్ధం కావాలి

డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :**విద్యార్థులు ప్రతీ రోజు క్రమం తప్పకుండా తరగతులకు హాజరై ప్రణాళిక ప్రకారం పరీక్షలకు సిద్ధం కావాలని కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె. శ్రీదేవి అన్నారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతనంగా చేరిన డిగ్రీ ప్రథమ సంవత్సర విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సును (ఓరియంటేషన్) నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రస్తుతం డిగ్రీలో సెమిస్టర్ విధానం అమలవుతుందని, సెమిస్టర్ విధానంలో ఉండే క్రెడిట్ నిబంధనలు విద్యార్థులకు వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ డి. లక్ష్మీనర్సింహం మాట్లాడుతూ విద్యార్థులు డిగ్రీ నుండి అకాడమిక్ పాఠ్యపుస్తకాలతో పాటు పోటీ పరీక్షలకు సంబంధించిన వివిధ పుస్తకాలు చదవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగాల భర్తీ, ఎంపిక విధానం తదితర అంశాల గురించి విద్యార్థులకు అవగామన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కో ఆర్డినేటర్ డి. జనార్ధన్, ఎన్ఎస్ఎస్ అధికారి తూడూరు దత్తాత్రేయ, పరీక్షల విభాగం ఇంచార్జ్ బి. వెంకటేశం, ఎక్యూసి ఇన్చార్జ్ ఇ. శారద, డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అట్రాసిటి కేసుల విచారణలో ఆలస్యం చేయొద్దు

ఎస్‌సి, ఎస్‌టికమీషన్ సభ్యుడు ప్రవీణ్



**ప్రజాపక్షం/మంచిర్యాల :**జిల్లాలో ఎస్‌సి, ఎస్‌టిఅట్రాసిటి కేసుల పరిష్కారంలో ఏ విధమైన జాప్యం చోటుచేసుకోకూడదని తెలంగాణ రాష్ట్రఎస్‌సి, ఎస్‌టికమీషన్ స భ్యుడు రేణికుంట్ల ప్రవీణ్ సూచించారు. మంగళవారం మంచిర్యాల కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పాలనాధికారి కుమార్ దీపక్ ఆధ్వర్యంలో, డిసిపి భాస్కర్ స మక్షంలో అట్రాసిటి, విజిలెన్స్ మానిటరింగ్ కమిటి స భ్యులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమీషన ర్ సభ్యుడు ప్రవీణ్ మాట్లాడుతూ అట్రాసిటి కేసుల్లో బాధితులకు ఎక్స్ గ్రేషియా సహాయాన్ని త్వరగా అందించాల ని అన్నారు. ఫిర్యాదు వచ్చిన వెంటనే కేసులు రిజిస్టర్ చే యాలని, విచారణను ఆలస్యం చేయకుండా వేగంగా పూ ర్తి చేయాలన్నారు. హత్యల కేసుల్లో మృతుల కుటుంబాల కు, హత్యాచార బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని. కుల ధ్రువీకరణ పత్రాలను తహసీల్దార్‌లు ఆలస్యం చేయకుండా వెంటనే జారీ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో బెల్లంపల్లి సబ్‌కలెక్టర్ మనో జ్, డిఎన్‌డిఒ దుర్గప్రసాద్, ఎస్‌సి, ఎస్‌టికార్పొ పిసి రమణారెడ్డి, బిసి సంక్షేమ అధికారి పురుషోత్తం నాయక్, మ ంచిర్యాల, బెల్లంపల్లి ఏసీపీలు ప్రకాష్, రవికుమార్, జిల్లా ఉన్నతాధికారులు, డివిఎంసి సభ్యులు పాల్గొన్నారు.

## సింగరేణిలో రక్షణతో ఉత్పత్తికి ప్రాధాన్యత

బెల్లంపల్లి జిఎం ఎం .విజయభాస్కర్ రెడ్డి



**ప్రజాపక్షం /బెల్లంపల్లి :**రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తూనే బొగ్గు ఉత్పత్తిలో భాగస్వాములు కావాలని సింగరేణి ఉద్యోగులకు బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. విజయభాస్కర్ రెడ్డి సూచించారు. మంగళవారం ఖైరిగురి ఉపరితల గనిలో జరిగిన రక్షణ, ప్రథమ చికిత్సపై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 55వ వార్షిక రక్షణ పక్షోత్సవాల్లో ప్రథమ చికిత్సలో సింగరేణి వ్యాప్తంగా మొదటి బహుమతి, రక్షణలో గ్రూప్ 3లో మొదటి బహుమతి లభించడం ప్రశంసనీయమన్నారు. ఉద్యోగులు ఇంటి నుంచే రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, పని ప్రదేశాల్లో రక్షణ పరికరాలు ధరించకుండా పనులు చేయవద్దని కోరారు. అలాగే, ప్రమాదాలు జరిగినప్పుడు ప్రథమ చికిత్సపై ప్రతి ఉద్యోగికి అవగాహన ఉండాలని పేర్కొన్నారు. అనంతరం గెలుపొందిన కార్మికులకు బహుమతులను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకుడు బయ్య మొగిలి, ప్రాజెక్ట్ ఆఫీసర్ మచ్చగిరి నరేందర్, ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరన్న, మేనేజర్ జె.శంకర్, సేఫ్టీ అధికారి గౌతమ్ రాజేష్ రెడ్డి, సంక్షేమ అధికారి రజినికుమార్, పిట్ కార్యదర్శి మారం శ్రీనివాస్‌పాల్గొన్నారు.

## ఆస్ట్రేలియా బతుకమ్మ ఉత్సవాలకు ఎమ్మెల్యే సత్యంకు ఆహ్వానం



**ప్రజాపక్షం/గంగాధర:**తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ క్వీన్స్ ల్యాండ్ వారి ఆధ్వర్యంలో ఆస్ట్రేలియాలోని బ్రిస్‌బేన్ నగరంలో ఈ నెల 27న జరిగే బతుకమ్మ ఉత్సవాలకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు ఆహ్వానం అందింది. ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గంగాధర మండలం కాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చొల్లారి నరేందర్ కుమార్, బచ్చు దయాకర్‌ల ఆధ్వర్యంలో ఈ నెల 27న జరిగే బతుకమ్మ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిందిగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. అసోసియేషన్ తరపున గంగాధర మండలం కాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నాయకులు ఎమ్మెల్యేను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. కోల శ్రీనివాస్, పానుగంటి సత్యం, వంగల నగేష్, దూలం రుద్ర గౌడ్, చొల్లారి శివ తదితరులున్నారు.

## డిగ్రీ కళాశాల విద్యార్థులకు మెడల్స్ అందజేత

**ప్రజాపక్షం/జమ్మికుంట:**జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ పిజి కళాశాలలో ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ మంగళవారం వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఎండి రహమాన్, ఎండి అరాఫత్, కె.అనితలకు గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు. డ్రగ్స్‌కు బానిస కావొద్దని వారు తీసిన షార్ట్ ఫిలింకు విశేష స్పందన వచ్చిందన్నారు. సే నో టు డ్రగ్స్ ప్రోగ్రాంలో భాగమైనందుకు విద్యార్థులను ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు. కళాశాల యాంటీ డ్రగ్స్ కమిటీ కన్వీనర్ సి.రాజకుమార్, సభ్యులు డా.రవి, ఎల్.రవీందర్, అధ్యాపకులు, విద్యార్థులున్నారు.

## మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

**ప్రజాపక్షం/చొప్పదండి:**మండలంలో మంగళవారం మండల స్థాయి ఆటల పోటీలు ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని బాలుర జడ్‌పి హైస్కూల్‌లో గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) ఆధ్వర్యంలో ఆటల పోటీలను మండల విద్యాధికారి పి.మోహన్, జిల్లా ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ వేణుగోపాల్ ప్రారంభించారు. బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ అండర్ 17, 14 విభాగంలో ఎంపిక పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యా ఉపాధి రంగంలో క్రీడలకు రిజర్వేషన్ సౌకర్యం ఉందని తెలిపారు. మండల విద్యాధికారి పి.మోహన్ మాట్లాడుతూ క్రీడలతో మానసిక శారీరక దృఢత్వం లభిస్తుందని, విద్యార్థులు తప్పనిసరిగా క్రీడల్లో పాల్గొనాలని , రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. మండల ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ కె.కృష్ణ, పాఠశాల ఇంచార్జి హెచ్‌ఎం ఎండి జలీల్, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఎం.చంద్రశేఖర్, బి. రాజగోపాల చారి, ఆర్.రాజ్‌కుమార్, బి.రాజ్‌కుమార్, ఇ.స్నేహలత, స్వప్న, ఆస్మా, సతీష్, మహేష్, రాజు, శ్రీకాంత్, అంజన్ సాయి, మారుతి, నాగమణిలున్నారు.

## చేనేత కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరం

**ప్రజాపక్షం/జమ్మికుంట:**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు మంగళవారం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల జమ్మికుంట పట్టణంలోని షతంజి చేనేత సంఘంలోని చేనేత కార్మికుల కొరకు వైద్యాధికారి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరం, ఎన్‌సిడి క్యాంపు ఏర్పాటు చేశారు. షతంజి చేనేత సంఘంలోని 115 మంది చేనేత కార్మికులకు ఆరోగ్య పరీక్షలు, ఎన్‌సిడి పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ పెన్షన్ తీసుకుంటున్న కార్మికులకు ఎన్‌సిడి పరీక్షలు చేశారు. చిన్న ఆరోగ్య సమస్యలున్న చేనేత కార్మికులకు మందులు అందజేశారు. డిప్యూటీ డిఎంహెచ్‌ఓ చందు శిబిరాన్ని సందర్శించి చేనేత కార్మికులకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రతి మంగళ, శుక్రవారం ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ఉపకేంద్రాల్లో మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డాక్టర్ మహోన్నత పటేల్, హెల్త్ ఎడ్యుకేటర్స్ మోహన్‌రెడ్డి, పంజాల ప్రతాప్ గౌడ్, షతంజి చేనేత సంఘం అధ్యక్షుడు ఉడుత రమేష్, సూపర్‌వైజర్లు అరుణ, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్‌ఎంలు మంజుల, రజిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే రసమయి పరామర్శ



**ప్రజాపక్షం/శంకరపట్నం:**మండల పరిధి లోని కాచాపూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన అబ్బు శంకరవ్వ, అబ్బు ప్రభాకర్ రెడ్డి, అల్వాల శ్యాంసుందర్‌రెడ్డి, మాతంగి లచ్చయ్య, తడిగొప్పుల పోచయ్యల కుటుంబ సభ్యులను మంగళవారం మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మాజీ జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస మండల ప్రెసిడెంట్ గంట మైపాల్, వైస్ ఎంపిపి పులికోట రమేష్, ఉప సర్పంచ్ మల్లరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాంపల్లి శ్రీధర్, నాయకులు, కార్యకర్తలున్నారు.

## హాజీపూర్ పాఠశాల విద్యార్థులంతా సురక్షితం:డిఎంహెచ్ఒ

**ప్రజాపక్షం / హాజీపూర్:**మంచిర్యాల జిల్లాలోని హాజీపూర్ మండలం చందనాపూర్‌లోని తెలంగాణ రాష్ట్ర అర్బన్ డెవలప్‌మెంట్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులందరూ సురక్షితంగా ఉన్నారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో దోమల నివారణకు పిచికారి చేసిన మందు కారణంగా 6, 7, 8 తరగతుల విద్యార్థుల్లో కొందరికి అలెర్జీ వచ్చిందని ఆమె వివరించారు. దీంతో వారిని సోమవారం రాత్రి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించినట్లు తెలిపారు. పిల్లల వైద్య నిపుణులతో మాట్లాడి వారికి చికిత్స అందించడం జరిగిందని, కళ్ళలో మంటలు ఉన్న ఒక విద్యార్థికి ప్రత్యేక చికిత్స అందించినట్లు చెప్పారు. ప్రస్తుతం అందరి ఆరోగ్య ప రిస్థితి నిలకడగా ఉందని, మంగళవారం వారిని ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారని వెల్లడించారు.

## నర్సరీని సందర్శించిన ఎంపిఒ గోవర్ధన్



**ప్రజాపక్షం/సోన్ :**మండలంలోని కొత్త బోప్పారం గ్రామపంచాయతీ అలాగే నర్సరీని కూడా మంగళవారం ఎంపీఓ గోవర్ధన్ సందర్శించారు.ఈ సందర్బంగా ఆయన గ్రామపంచాయతీ కార్యాలయం,రికార్డులు ,నర్సరీ,ప్రాథమిక పాఠశాలలు,చెత్త వేరు చేసే షెడ్,అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు.గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించి,వాటి నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.అలాగే,ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద కేటాయించిన స్థలాలను పరిశీలించి ,ఈ పనుల ను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక అధికారులు, సిబ్బ ంది పాల్గొన్నారు.

# ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్



**ప్రజాపక్షం/మంచిర్యాల :**ఫొటోగ్రఫీ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని యువత వినియోగించుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో మంచిర్యాల జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 19, 20, 21 తేదీల్లో హైదరాబాద్ లోని ఓం కన్వెన్షన్ హాల్‌లో జరగనున్న ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ ఒక సృజనాత్మక రంగమని, డిజిటల్ టెక్నాలజీలు, ఆధునిక పరికరాలు ఈ రంగాన్ని పూర్తిగా మార్చేశాయని అన్నారు. ఇలాంటి ఎక్స్‌పోలు కొత్త పరికరాలు, టెక్నాలజీలను ప్రజలకు చేరువ చేయడంలో దోహదపడతాయని, కెమెరాలు, లెన్సులు, డ్రోన్లు, ప్రింటింగ్ పరికరాలు, లైటింగ్ సిస్టమ్స్, ఫోటో ఎడిటింగ్ సాఫ్ట్‌వేర్లు, స్టూడియో మోడల్స్ వంటి అత్యాధునిక పరికరాలు ఎక్స్‌పోలో ప్రదర్శనకు ఉంచబడతాయని, ఈ అవకాశాన్ని ఫోటోగ్రాఫర్లు, ప్రొఫెషనల్ స్టూడియోలు, ఆసక్తి గల యువత తప్పక వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అప్పసు రామన్న, ప్రధాన కార్యదర్శి పోతరవేణి తిరుపతి, కోశాధికారి ముక్కెర శ్రీనివాస్, వివిధ మండలాల అధ్యక్షులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా జాడి శ్రీనివాస్

**ప్రజాపక్షం/ఖానాపూర్:**ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గణిత శాస్త్ర ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్న జాడి శ్రీనివాస్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్నారు.ఇటీవల ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ వారు ఉపాధ్యాయుడు జాడి శ్రీనివాస్‌ను రాష్ట్ర ఉత్తమ ఉపాధాయుడిగా ఎంపిక చేశారు.ఈ మేరకు ఆదివారం హైదారాబాద్ లోని రవీంద్ర భారతిలో రిటైర్డు ఐఏఎస్ కె.లక్ష్మి నారాయణ,లయన్స్ గవర్నర్ ఎ.అమర్నాథ్,లయన్స్ ప్రతినిధులు ఉపాధ్యాయుడు శ్రీనివాస్ ను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఉపాధ్యాయుడు జాడి శ్రీనివాస్ కడెం మండలంలోని లింగాపూర్,ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ ఉన్నత పాఠశాలల్లో గణత శాస్త్రం బోధించడమే కాకుండా ఎన్ఎంఎంఎస్ మార్గదర్శక ఉపాధాయుడిగా వ్యవహరించి ప్రతిభావంతులైన,ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులను పరీక్షల్లో మంచి మార్కులు సాధించడానికి అవసరమైన శిక్షణనిచ్చాడు.విద్యార్థులను ఉపకారవేతనాల కోసం దరఖాస్తు చేసుకునేలా ప్రోత్సహించి పరీక్షకు సంబంధించిన సిలబస్ ను వివరించి పరీక్షలో ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేశారు.ప్రతీ సంవత్సరం విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహిస్తూ,ఉన్నత విద్యసభ్యసించేలా చేస్తున్న కృషికి జాడి శ్రీనివాస్ కు రాష్ట్ర ఉత్తమ ఉపాద్యాయుడిగా అవార్డు లభించింది.ఈ సందర్భంగా శ్రీనివాస్ ను పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ జి.బాబూరావు,ఉప గవర్నర్లు విజయలక్ష్మి ,నర్సింగ రావు,టీచర్స్ హానరింగ్ కార్యదర్శి ప్రతాప్ రెడ్డి,లయన్స్ క్లబ్ ఖానాపూర్ పీఎస్టీలు పాల్గొన్నారు.

## "వరగంటి సూర్యం విప్లవ ప్రస్థానం" పుస్తకావిష్కరణ చేసిన అత్రం సుగుణక్క




**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :**మాజీ మావోయిస్టు వరగంటి సూర్యం 25వ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో కుటుంబ సభ్యులు,అమరుల బంధుమిత్రుల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ సోయం బాపూరావు,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు,ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా సూర్యం విప్లవ ప్రస్థానాన్ని వివరించే పుస్తకాన్ని ఆయన సోదరుడు వరగంటి మురళీధర్ రచించగా,దానిని మాజీ ఎంపీ సోయం బాపూరావు తో కలిసి ఆత్రం సుగుణక్క ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ..సూర్యం వంటి విప్లవకారులు సామాజిక మార్పు కోసం తమ జీవితాలను అర్పించారు.వారి త్యాగాలు, ఆలోచనలు యువతకు ప్రేరణగా నిలుస్తాయి.ప్రజాస్వామ్య పద్ధతుల్లో సమాజంలో మార్పు తీసుకురావడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్లూరు మల్లరెడ్డి,కుటుంబ సభ్యులు,అమరుల బంధుమిత్రుల కమిటీ నాయకులు, స్థానిక మేధావులు,పౌర సమాజ ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :**భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను సెప్టెంబర్ 11 నుండి 17వరకు నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి భుక్య రమేష్ అన్నారు.ఈ వారోత్సవాలను విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలు,నాయకులకు,ప్రజలకు సీపీఐ జిల్లా సమితి పిలుపునిచ్చింది.బ్రిటీష్ వారి నుండి స్వాతంత్ర్యం పొందిన ఒక సంవత్సరం తర్వాత కూడా తెలంగాణ నిజాం,రజాకార్ల పాలనలో మగ్గుతుండగా,రావి నారాయణ రెడ్డి,బద్దం ఎల్లారెడ్డి,మఖ్దూం మొహియుద్దీన్ వంటి కమ్యూనిస్టు నాయకుల పిలుపుతో ప్రజలు సాయుధ పోరాటానిక నడుంకట్టారు.ఆ పోరాటంలో రజాకార్ల మూకలను ఎదుర్కొని,తెలంగాణను భారతదేశంలో విలీనం చేయడంలో కమ్యూనిస్టు పార్టీ కీలక పాత్ర పోషించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సాయుధ పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ,అందులో అమరులైన వారికి నివాళులు అర్పించడానికి ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు.నిర్మల్ జిల్లాలోని అన్ని మండలాలు,అన్ని శాఖల కార్యకర్తలు,ప్రజలు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని సాయుధ పోరాట వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని సీపీఐ నాయకులు కోరారు.ఈ వారోత్సవాల్లో భాగంగా సభలు,సమావేశాలు,అమరవీరుల స్థూపాల వద్ద నివాళులు అర్పించడం వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

## మాతృ భాషతోనే సంపూర్ణ వికాసం

**ప్రజాపక్షం/బైంసా:**మాతృభాషతోనే ప్రతి ఒక్కరి సంపూర్ణ వికాసం జరుగుతుందని తెలంగాణ తెలుగు కళానిలయం అధ్యక్షుడు జాదవ్ పుండలిక్ రావు పాటిల్ అన్నారు.తెలంగాణ తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణములోని గౌతమి హైస్కూల్‌లో ఏర్పాటుచేసిన కాళోజీ నారాయణరావు జయంతి ఉత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు.భాషలు ఎన్ని నేర్చినా మాతృభాషను మరచిపోవద్దని అన్నారు.మాతృభాషలో మనసులోని భావం వ్యక్తం చేసినట్లు ఇతర భాషల లో చేయలేమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ భోజేందర్,సురేష్,క్రాంతి కుమార్,సవిత,స్వరూప,సంధ్యా,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే చెల్లించాలి

**ప్రజాపక్షం/కుంటాల:**పెండింగ్ స్కాలర్‌షిప్,ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని టి.పి.డి.పి.ఎం ఏ ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యం ఎగ్జిక్యూటివ్ మెంబెర్ బోయి సాయిలు అన్నారు.మంగళవారం మండలంలోని కల్లూరు వాసవి డిగ్రీ కళాశాల మేనేజ్మెంట్ అధ్యాపకులు,విద్యార్థులతో కలిసి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు.రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్పులను విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ విద్యార్థుల జీవితాలతో కాంగ్రెస్ సర్కారు చెలగాటమాడుతున్నదని వారు పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బకాయిలు విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నదన్నారు.గత నాలుగు సంవత్సరాల నుండి డిగ్రీ,పిజీ కళాశాలల ఫీజు రీయింబర్స్మెంట్ సకాలంలో చెల్లించకపోవడం తో చాలా ఇబ్బందికరంగా మారిందని అన్నారు.ఇప్పటికైనా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ మెస్ చార్జీల బకాయిలను వెంటనే.విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రీయింబర్స్‌మెంట్ బకాయిలు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కారణంగా తాము కళాశాలలు నడిపే పరిస్థితిలో లేమని,అధ్యాపకులకు జీతభత్యాలు కూడా చెల్లించలేని దీనస్థితిలో ఉన్నామన్నారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గట్టుపల్లి శ్రీనివాస్,అధ్యాపకులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### తహసీల్దార్ కు విన్నవించిన ముధోల్ వాసులు..

**ప్రజాపక్షం/ముధోల్ :**ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ముధోల్ మండల నాయకులు మంగళవారం తాసిల్దార్ శ్రీలతకు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరకొర సర్వే చేయకుండా పూర్తిగా సర్వే చేపట్టి నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వాగులు,చెరువులు పక్కనున్న పంట చేసుల రైతులతో పాటు ఇతర రైతులకు కూడా అధిక మొత్తంలో నష్టం వాటిల్లిందని తెలిపారు.క్షేత్ర స్థాయిల సర్వే చేపట్టి పెద్ద,మధ్య అని తేడా లేకుండా నష్టపోయిన ప్రతి చిన్న రైతుకు పరిహారం అందాలన్నారు.కనీసం ఎకరానికి 30 వేలు చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్,నాయకులు వరగంటి జీవన్,మాజీ సర్పంచ్ అనిల్,విడిసి అధ్యక్షుడు విఠల్,మున్నూరు కాపు తాలూక అధ్యక్షులు రోళ్ల రమేష్,మోహన్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి..

**ప్రజాపక్షం/ఖానాపూర్/కడెం :**ఖానాపూర్ నియోజకవర్గం కడెం మండలం కొండూకురు గ్రామంలో విద్యుత్ షాక్ తో యువకుడు మృతి,కొండూకూరు గ్రామంలో తన పొలంలో గడ్డి మిషన్ తో గట్లపై గడ్డి కోస్తున్న స్నేహితుడు సంజీవ్ రెడ్డికి సహాయంగా వెళ్లి యువ రైతు సంగేమ్ రాజు మృతి చెందాడు.గ్రామంలో రాజు అతని స్నేహితుడైన సంజీవరెడ్డి పొలంలో గట్లపై గడ్డి కోసే మిషిన్ తో గడ్డి కోయడానికి సహాయానికి వెళ్లి మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలముకున్నాయి.రాజు స్నేహితుడికి సాయం చేస్తూ గట్టుపై ఉన్నటువంటి మోటర్ వైర్‌ని చూసకోకుండా తొక్కడంతో విద్యుత్ షాక్‌తగిలి చనిపోయాడు.స్నేహితుడికి సహాయంకోసంవెళ్ళినరాజుకు విద్యుత్‌తగిలిందన్నవిషయం తెలిశోకసంద్రంలో మునిగిపోయారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్ ఉత్తమ ర్యాంకుకై కృషి

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది స్వచ్ఛ సర్వేక్షణ్2025లో మెరుగైన ర్యాంకు సాధించేందుకు కృషి చేయాలని నగరపాలక ఇన్‌ఛార్జి, పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అన్నారు. మంగళవారం వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నగరపాలక కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ర్యాంకు సాధించేందుకు అవసరమైన ఎఫ్ఎస్‌టిపి, డిఆర్‌సిసి, కంపోస్టు యార్డు, డంపింగ్ యార్డు, ఒడిఎఫ్ ప్లస్ ధృవీకరణతోపాటు యంత్రాలు, మౌళిక వసతులు ఉన్నాయన్నారు. తడి, పొడి చెత్త ఇంటి వద్దనే వేర్వేరుగా సేకరించి రీసైకిలింగ్ ప్రక్రియ చేయడం ద్వారా ఎక్కువ మార్కులు పొందే అవకాశం ఉందని దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎకో వారియర్స్ కన్సల్టెన్సీ ప్రతినిధులు శివకృష్ణ, కరుణాకర్, మహేంద్రలు స్వచ్ఛ సర్వేక్షణ్‌పై మార్గదర్శకాలు వివరించడంతోపాటు అనుసరించాల్సిన మార్గాలపై అవగాహన కల్పించారు. నగరపాలక డిప్యూటి కమిషనర్ నాయిని వెంకటస్వామి, మెప్మా టీఎంసి మౌనిక, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకోవడం జిల్లాకు గర్వకారణం

ఎమ్మెల్యే భూపతిరెడ్డి

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకోవటం జిల్లాకు గర్వకారణమని ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. మంగళవారం ఐడిఒసిలో గురు పూజోత్సవం పురస్కరించుకుని ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ప్రత్యేక శుబాకాంక్షలు తెలుపుతున్నామన్నారు.



## జెసి వీక్ వారోత్సవాలు ప్రారంభం

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** జెసీ వీక్ వారోత్సవాలు 9 నుండి 15 వరకు ఘనంగా నిర్వహించనున్నట్లుజెసిఐ సిల్వర్ జుబ్లీ ప్రెసిడెంట్ జెసి పెందోటి గౌతమి, జెసి వీక్ చైర్మన్ కర్క రమేష్ తెలిపారు. మంగళవారం జెసి వీక్ వారోత్సవాలు ప్రారంభం కాగా మొదటి రోజు జెండావిష్కరణతో పాటు ర్యాలీ నిర్వహించామని రెండవ రోజు ఎం పవర్‌పై ట్రేనింగ్ ఉంటుందని 3వ రోజు గేమ్స్ అండ్ స్పోర్ట్స్ వెల్‌నెస్ డే 4వ రోజు బోర్డు రూం బీట్స్, 5వ రోజు వాయిస్ ఆఫ్ డ్యూటీ, హ్యూమన్ డ్యూటీ 6వ రోజు గ్లోబల్ రికార్డు ఛాలెంజ్, బిగ్గెస్ట్ యూత్ ఇన్విటేషన్ డ్రైవ్, ఏడవ రోజు ముగింపు కార్యక్రమం సెలబ్రేషన్ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజు కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు శ్రీహరి, చంద్రశేఖర్, యాదేశ్, సెక్రటరీ జైపాల్, శేఖర్ పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

**ప్రజాపక్షం/నందిపేట్ :** నందిపేట మండలానికి చెందిన షేక్ అబ్దుల్‌ను మంగళవారం ఉత్తమ జిల్లా ఉపాధ్యాయునిగా ఎంపిక కాగా సన్మానించారు. అలాగే నవీపేట మండల స్తాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా సాయికుమార్‌ను మండల కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. మంచి పేరు తెచ్చుకున్న వీరు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయ్యారు.

## 12న షాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం /నందిపేట్ :** నందిపేట్ మండలంలోని షాపూర్ గ్రామంలో ఈనెల 12న ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఉంటుందని జిల్లా ఆయుష్ విభాగం ఇన్‌చార్జి డాక్టర్ గంగాదాసు తెలిపారు. శిబిరంలో యోగ సాదన వల్ల లాభాలు, మొక్కల గురించి అవగాహన కల్పిస్తారు.

# చదువుతో పాటు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



**ప్రజాపక్షం/ఎడపల్లి :** యువత చదువుతో పాటు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని పిట్ల కృష్ణ మహారాజ్ భక్త బృందం శిష్యులు పిలుపునిచ్చారు. పిట్ల కృష్ణ మహారాజ్ జన్మదినం సందర్భంగా భక్త బృందం శిష్యులు ఎడపల్లి మండలంలోని ఎస్సీ వసతి గృహంలో, వడ్డేపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సనాతన ధర్మాన్ని, ధర్మాన్ని రక్షించడం కోసం నిరంతరం కృషి చేస్తూ, అందరిలో భక్తి భావాలను పెంచుతూ హిందువులను సంఘటితం చేస్తున్న శ్రీ బాలయోగి పిట్ల కృష్ణ మహారాజ్ జన్మదినాన్ని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వడ్డేపల్లి గ్రామంలోని శివాలయంలో రుద్రాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పిట్ల కృష్ణ మహారాజ్ శిష్యబృందం సభ్యులు గంగా ప్రసాద్ రాజు, అశోక్ గౌడ్, రాజ్ కుమార్, యాదగిరి, భూమయ్య, పురుషోత్తం, దేవి సేటు, మంజుల, గంగాధర్, శ్రీనివాస్, ఈశ్వర్, స్కూల్ టీచర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పర్యటించిన సిపిఒ



**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** ఇందిరమ్మ ఇళ్ల పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సీపీవో, మండల ప్రత్యేకాధికారి జీవరత్నం సూచించారు. మంగళవారం ఆయన ఖానాపూర్ మండలంలోని సత్తనపల్లి, పాత ఎల్లాపూర్ గ్రామాల్లో ఎంపీడీవో చిక్యాల రత్నాకర్‌రావు తో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామల్లో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను సందర్శించి ఇందిరమ్మ ఇళ్ల పనులను వేగవంతం చేయాలని అన్నారు.పాత ఎల్లాపూర్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పాఠశాల హెచ్ఎం,మధ్యాహ్న భోజన నిర్వాహకులతో మాట్లాడారు.ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని సూచించారు.వంటగది,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం ఇళ్లల్లో గ్రామస్థులతో కలిసి డ్రైడే నిర్వహించారు.వ్యాధుల నియంత్రణకు పరిశుభ్రత,నీటి నిల్వలు లేకుండా చేయడం వంటి విషయాలపై గ్రామస్థులకు అవగాహన నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి జగదీశ్వర్,విస్తరణ అధికారి రాకేష్,పాఠశాల హెచ్ఎం. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు భోజన్న,తదితరలు పాల్గొన్నారు.

# మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల విద్యాశాఖలో ఉత్తమ సేవలు అందించిన జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల పరిధిలో వివిధ పాఠశాలలో పనిచేస్తున్న 10 మంది ఉపాధ్యాయులను ఉత్తమ అవార్డుకు ఎంపిక చేశారు .

ఉపాధ్యాయులు విద్యతోపాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో చేసిన సేవలను గుర్తించి వారిని మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేశారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన వారికి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు )లో బుధవారం మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాలకు ఉత్తమ అవార్డులను ప్రధానం చేయనున్నట్లు మండల విద్యాధికారి చెరుకు రాజన్న తెలిపారు .

ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారు ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు వి. లక్ష్మి బాయి చిల్వాకోడూర్ ,ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు

ఏ అనిత మల్లన్నపేట్, బి స్వర్ణ కుమారి జెడ్పిహెచ్ఎస్ గొల్లపల్లి ,ఎం ఏ రషీద్ జడ్పిహెచ్ఎస్ శ్రీరాములపల్లి ,బి రాజేందర్ టీజీఎమ్ఎస్ గొల్లపల్లి ,వి శైలజ కేజీబీవీ గొల్లపల్లి, ప్రైమరీ పాఠశాల ఎస్‌జిటిలు డి. చంద్రిక గొల్లపల్లి (ఓసి ),టి. కుమారస్వామి లోత్తునూర్ (ఎస్సీ ) టి. సుప్రజ గోవిందుపల్లి ,పి. రంజిత్ కుమార్ చందోలి ఎంపికైన ఉపాధ్యాయులు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమమునకు హాజరు కావలసిందిగా మండల విద్యాధికారి చెరుకు రాజన్న కోరారు.

# ఎడపల్లిలో దేవి నవరాత్రి 30వ వార్షికోత్సవ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

**ప్రజాపక్షం/ఎడపల్లి :** ఎడపల్లి మండల కేంద్రంలోని దాస్ హనుమాన్ మందిర్ వద్ద సోమవారం రాత్రి దేవి నవరాత్రి 30వ వార్షికోత్సవ ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి స్థానిక ప్రముఖులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా దుద్దెడ అనిరుధ్ గౌడ్, ఉపాధ్యక్షులుగా తడగం నవీన్ రెడ్డి, మచ్చుకుర్ మోహన్, ప్రధాన కార్యదర్శిగా తాళ్ల శ్రీకాంత్ గౌడ్, కోశాధికారిగా బర్దిపూర్ రాకేష్, సంస్కృతిక కార్యదర్శులుగా పండరినాథ్ వైద్య బర్దిపూర్ విఠల్, ధ్యాకం శ్రీకాంత్ కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముఖ్య సలహాదారులుగా సాంబవ జోషి, న్యావనంది రాజ్ కుమార్, మల్లెపూల శ్రీనివాస్, చిట్టెపు హన్మండ్లు పటేల్, బొబ్బిలి శ్రీనివాస్‌లను కూడా కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

ఎన్నికైన కొత్త కమిటీ, ఈ ఏడాది దేవి నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయడానికి కృషి చేస్తామని పేర్కొంది. ఈ ఉత్సవాలకు సంబంధించి త్వరలో కార్యాచరణ ప్రణాళికను ప్రకటిస్తామని కమిటీ అధ్యక్షుడు దుద్దెడా అనిరుధ్ గౌడ్ తెలిపారు. ఈ ఎన్నిక ప్రక్రియకు హాజరైన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియచేశారు.

## ఫ్రీ హెల్త్ చెకప్ క్యాంప్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

7వ బెటాలియన్ డిచ్‌పల్లిలో ఫ్రీ హెల్త్ చెకప్

**ప్రజాపక్షం/జక్రాన్‌పల్లి :** ఫ్రీ హెల్త్ చెకప్ క్యాంప్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కమాండెంట్ సత్యనారాయణ అన్నారు. మంగళవారం తెలంగాణ ప్రత్యేక పోలీస్ ఏడవ బెటాలియన్ డిచ్‌పల్లిలో కమాండెంట్ సత్యనారాయణ ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి డిఎంఅండ్‌హెచ్‌ఓ రాజశ్రీ పర్యవేక్షణలో పిఎం టీబీ ముక్తభారత్ అభియాన్‌లో భాగంగా ఫ్రీ హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో రెండు రోజుల పాటు మంగళవారం, బుధవారం చెస్ట్ ఎక్స్‌రే, స్పుటుం పరీక్షలు స్క్రిన్ ఫర్ టిబి పరీక్షలు 60 ఏళ్ల పై బడిన వారికి హెచ్ఐవి టెస్ట్, విడిఆర్ఎల్ హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ సేవలను బెటాలియన్ అధికారులు, సిబ్బంది, ఫ్యామిలీ మెంబర్స్ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ శరత్, యూనిట్ మెడికల్ ఆఫీసర్ యాన్, అనుపమా, ఆర్ఐలు, ఆర్ఎస్సైలు, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకున్న సిపి

**ప్రజాపక్షం/ఎడపల్లి :** ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామ శివారులోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయాన్ని సిపి సాయి చైతన్య మంగళవారం దర్శించుకున్నారు. ఈ మేరకు ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత, చరిత్రను పూజారులు సిపికి వివరించారు. అనంతరం ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో సిపిను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపితో పాటు రూరల్ సిఐ విజయ్ బాబు, ఎడపల్లి ఎస్ఐ ముత్యాల రమ ఉన్నారు.

## పొరుడు వ్యాధి నివారణ చర్యలు చేపట్టిన అధికారులు

**ప్రజాపక్షం/మోర్తాడ్ :** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మోర్తాడ్ గ్రామంలో మంగళవారం 450గొర్రెలు, అలాగే 140మేకలలకు ఉచిత పిపిఆర్ (పొరుడు వ్యాధి) నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. పొరుడు వ్యాధి నివారణ కోసం ఈ టీకాలను మేకలకు, గొర్రెలకు వేశామని పశువైద్యాధికారి డాక్టర్ గౌతమ్ రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఎ తైసీమ్, హెచ్ఎ ప్రభాకర్, జీవాల పెంపకందారులు సందీప్, చిన్న మల్లేష్, ముత్తెన్న తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానోపాధ్యాయులకు హరిత విద్యాలయ ఎన్‌హెచ్‌విఆర్‌పై శిక్షణ

**ప్రజాపక్షం/మోర్తాడ్ :** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో మోర్తాడ్ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం అన్నీ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్ ఎన్‌హెచ్‌విఆర్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోర్తాడ్ ఎంఈఓ డి.సమ్మిరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని, ఇందులో పరిశుభ్రత గురించి పారిశుద్ధ్యం గురించి యాప్‌లో నమోదు చేయాలని తెలిపారు. అలాగే రిసోర్స్ పర్సన్ వినోద్ యాప్ పై శిక్షణిస్తూ పరిశుభ్రత, పారిశుద్ధ్యం పర్యావరణ పరిరక్షణ, చెట్లు నాటడం కిచెన్ గార్డెన్, నీటి సంరక్షణ, హ్యాండ్ వాష్ తదితర అంశాలను పరిశీలించి యాప్‌లో ఏ విధంగా నమోదు చేయాలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి డి.సమ్మిరెడ్డి, అలాగే కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఏ . ప్రభాకర్, ఆర్పి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టుకనీది, చావునీది.. బతుకంతా దేశానిది






## ఘనంగా కాళోజీ జయంతి

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** "పుట్టుకనీది, చావునీది, బతుకంతా దేశానిది" అని ఎల్లారెడ్డిపేట జూనియర్ కళాశాలలో కాళోజీ నారాయణరావు జయంతిని నిర్వహించి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గజ్జెల గంగాధర్ తెలిపారు. మంగళవారం ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు క్యాతం సత్యనారయణ,మాదాసు చంద్రమౌళి,చెరుకుభూమక్క, బుట్టకవిత, నీరటి విష్ణుప్రసాద్, శ్రీను, గౌతమి తదీతరులు బృందం ఉన్నారు.

**పెద్దపల్లి రూరల్ :** సమాజంలోని సకలాధిపత్యాలను అన్యాయాలను అడుగడుగునా ధిక్కారస్వరంతో నిరసించిన మహాకవి కాళోజి నారాయణరావు నేటి తరానికి ఆదర్శప్రాయుడని తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు కూకట్ల తిరుపతి అన్నారు. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల మూలసాలలో తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం సముచితమన్నారు. విద్యార్థినీ విద్యార్థులు గ్రామస్థులు పద్మ విభూషణ్ కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

**ముత్తారం :** తెలంగాణ ప్రజా కవి, పద్మభూషణుడు కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని దర్యాపూర్ మోడల్ పాఠశాల, జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఇఓ ఎన్.హరిప్రసాద్ హాజరై మాట్లాడారు. కార్యక్రమాన్ని పాఠశాల అధ్యాపకులు సమన్వయం చేశారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేశారు.

**పోలీస్ కమిషనరేట్‌లో ..**

**కరీంనగర్ :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ ప్రజాకవి, పద్మవిభూషణ్ గ్రహీత కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి గౌష్ ఆలం కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిసిపిలు వెంకటరమణ, భీం రావు, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు రజినీకాంత్ (అడ్మిన్), శ్రీధర్ రెడ్డి( వెల్ఫేర్) తో పాటు మినిస్టీరియల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**కరీంనగర్‌టౌన్ :** కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థల్లో మంగళవారం ప్రజాకవి, తెలుగు రచయిత కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. మానేరు విద్యాసంస్థల చైర్మన్ కడారి అనంతరెడ్డి కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విధ్యార్థులున్నారు.

**పెద్దపల్లి :** ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన కాళోజీ కృషి మరువలేనిదని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య అన్నారు. మంగళవారం పెద్దపల్లి ఆర్డిఓ బి. గంగయ్య తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కాళోజీ నారాయణ రావు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

**రాజన్న సిరిసిల్ల :** ప్రజా కవి కాళోజీ నారాయణరావు సేవలు మరువలేనివని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. కాళోజీ నారాయణరావు జయంతి వేడుకల సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కాళోజీ చిత్ర పటానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ వి.శ్రీధర్ డీవైఎస్ఓ రామ్ దాస్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి లత కలెక్టరేట్ ఏవో రామిరెడ్డి, అన్సర్ ఆయా శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు

**కొత్తపల్లి :** కొత్తపెల్లి మండలంలోని రేకుర్తి పారడైజ్ పాఠశాలలో మంగళవారం కాళోజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాఠశాల చైర్మన్ డాక్టర్ పి.ఫాతిమా రెడ్డి హాజరై కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి వేడుకలను ప్రారంభించారు. ప్రిన్సిపాల్ టి.వసంత, వైస్ ప్రిన్సిపాల్ మధు, ఉపాధ్యాయులున్నారు.

వార్తకు ఫోటో ఉంది

**జమ్మికుంట :** స్వాతంత్ర ఉద్యమం, తెలంగాణ ఉద్యమ పోరాట యోధుడు కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. మంగళవారం కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎఇ వికాస్, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్, జూనియర్ అకౌంట్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, టిపిబివో దీపిక, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, వాణి, శ్రీనివాస్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ మహేష్, సదానందంతో పాటు తదితరులున్నారు.

**గోదావరిఖని :** కాళోజి జీవితం అందరికి స్పూర్తిదాయకమని, తెలంగాణ ఉద్యమ సాధనలో ఆయన సాహిత్యం స్పూర్తిని నింపిందని, అన్నివేళలా ఆయన ఆదర్శనీయుడని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. మంగళవారం పోలీసు కమిషనరేట్‌లో కాళోజి 111వ జయంతి ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజి చిత్రపటానికి సిపి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఇన్‌చార్జి ఎసిపి శ్రీనివాస్, ఎవో శ్రీనివాస్, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**అంతర్గాం :** ప్రజలతో నేరుగా కలిసి వారి సమస్యలపై ఉద్యమాల్లో ప్రేరణ కలిగించే అరుదైన వ్యక్తి, మహనీయుడు ప్రజాకవి, తెలుగు రచయిత కాళోజి నారాయణరావు అని అంతర్గాం తహసీల్దారు తూము రవీందర్ పటేల్ అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా అంతర్గాం తహసీల్ కార్యాలయంలో కాళోజి జయంతి వేడుకలు నిర్వహించారు. కాళోజి చిత్రపటానికి తహసీల్దారు పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడుతూ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దారు మల్యాల తిరుపతి, గిర్దావర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ముస్తాబాద్ :** ముస్తాబాద్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నిమ్మరాజిరెడ్డి కాళోజి నారాయణ రావు గొప్పదనం గురించి వారి రచనల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థిని, విద్యార్థులు వివిధ రకాల పద్య పఠనాలు, నృత్య ప్రదర్శనలు స్కిట్లు, కాళోజి గురించి వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

**కాగజ్‌నగర్ రూరల్ :** కాగజ్‌నగర్ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపిడిఓ కోటప్రసాద్ ఆధ్వర్యంలో కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ, కార్యాలయ సిబ్బంది కాళోజి నారాయణ చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ పూర్ణిమ, కార్యదర్శి సాయికృష్ణ, కార్యాలయ సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**మందమర్రి :** ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి ఉత్సవాలు మంగళవారం మందమర్రి ఏరియా జిఎం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై కాళోజి చిత్రపటానికి పూలమాల అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్ పటేల్, సిఎంఓఎఐ అధ్యక్షులు రవి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**నేరడిగొండ :** నేరడిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ అధ్యక్షతన శ్రీ కాళోజీ నారాయణరావు, జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షబానా తరణం,అధ్యాపకులు సుభాష్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని పుప్పూర్ జెడ్పిఎస్ఎస్ పాఠశాలలో బతుకంతా తెలంగాణ కోసం ఇచ్చిన మహనీయుడు ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి, తెలుగు భాషా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. అలాగే ఉత్తమ ఉపాధ్యాయుడు ఒ ఆర్ట్స్ ముత్తన్నకు ఘనంగా అభిఆనందనలు తెలుపుతూ శాలువా తో సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్.చంద్రప్రకాష్ గౌడ్,చంద్రకాంత్ ఎం.అశోక్, జె.రాజశేఖర్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

**నిర్మల్ టౌన్ :** కలెక్టరేట్‌లో మంగళవారం ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) కిషోర్ కుమార్,హాజరై కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు నరసింహారెడ్డి, రమణ, శ్రీకాంత్ రెడ్డి,మోహన్ సింగ్,ఉద్యోగులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఖానాపూర్ రూరల్ :** ఖానాపూర్ మండలం మస్కాపూర్ గ్రామ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రజా కవి కాళోజి నారాయణ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని తెలుగు భాష దినోత్సవం జరిపారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కుర్ర శేఖర్,జాడి శ్రీనివాస్,వెన్నం అంజయ్య,తొంటి శంకర్,షేక్ ఇమ్రాన్,బాదోల్ల రవికుమార్,రాపర్తి కిషన్ ప్రసాద్,విజయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

**నందిపేట్ :** నందిపేట్ మండల కేంద్రంలో నంది విగ్రహం వద్ద యువకులు ప్రజాకవి కాళోజి నారాయణరావు 110వ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సిలిందర్ లింగం, కె.గంగాధర్, శ్రీనివాస్ గౌడ్, భోజన్న, లింగారెడ్డి, చింత శ్రీనివాస్, బొడ్డు భూమేస్, మెడికల్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.










## పేదలకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ




**ప్రజాపక్షం/చేర్యాలః** చేర్యాల మండల కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు మండలాలకు సీఎంఆర్ ఎఫ్ చెందిన చెక్కులను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు.అనంతరం కాళోజి విగ్రహా నికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి కాళోజి చేసిన పనులు కవితల వల్ల తెలంగాణ రచనల వల్ల తెలంగాణకు ఎంతో ఉప యోగపడ్డాయని తెలంగాణ భాష గొప్పదని చెప్పిన కాళోజిని అభినందించారు.కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రజలు వసతు లతో చాలా ఇబ్బందులు పడుతున్నారని దేవాదా యశాఖ మంత్రి కొండా సురేఖకు ఒక విన్నపం అత్యంత ప్రాముఖ్యత కలిపిన కొమురవెల్లి మల్లి కార్జున స్వామి ఆలయాన్ని మాస్టర్ ప్లాన్‌లో పెట్ట కపోవడం చాలా బాధాకరమని ఇప్పటికైన మంత్రి చొరవ తీసుకొని పెట్టాలన్నారు.గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ రైతు రోడ్డు ఎక్కలేదని ఈ సంవత్సరం రైతులు ఒక యూరియా బస్తా కోసం 12గంటలు లైన్లో గడి పిన ఒక బస్తా దొరకడం లేదని లైన్‌లో నిలబడి బస్తా రాయించుకొని షాపుకు వెళ్ళేసరికి అయి పోయాయని చెప్పడంతో రైతులు ఇబ్బంది పడు తున్నారన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతుల సమస్యలను పట్టించుకోవాల న్నారు.

## ఇండస్ మెడికేర్ కార్మికులకు అవగాహన

**ప్రజాపక్షం/మనోహరాబాద్:**మనోహరాబాద్ మం డల్ రామాయపల్లి గ్రామ శివారులోని ఇండస్ మెడికేర్ పరిశ్రమలో తూప్రాన్ డివిజన్ కు చెందిన షీ టీమ్ సమన్వయంతో మంగళ వారం కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా ఉద్యోగులకు సురక్షితమైన, గౌరవప్రదమైన పని వాతావరణం అందించడానికి అవసరమైన పలు అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా వర్క్ ప్లేస్ హరాస్మెంట్ నివా రణ,ఫిర్యాదు పరిష్కార విధానాల గురించి షీ టీమ్ పాత్ర అందించే సేవల గురించి వివరిం చారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండా లని కార్మికులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో పోలీస్ సిబ్బంది, పరిశ్రమ యాజమా న్యులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్థల పరిశీలన

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల కేంద్రం లోని రైతు వేదిక వద్ద ప్రాథమిక ఆరోగ్య కేందర్ం నిర్మాణానికి రెవెన్యూ అధికారులు1.20 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. ఈ స్థలాన్ని రెవెన్యూ అధికారులు మంగళవారం ఆరోగ్య శాఖ అధికారులకు అప్పగించారు. వారు ఆరోగ్య కేంద్రానికి కేటాయించిన స్థలాన్ని పరిశీ లించారు.త్వరలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి టెండర్లను పిలిచి త్వరలోనే ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించే విధంగా చర్యలు తీసుకుం టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు హరి ప్రియ,సాయికృష్ణ, సర్వేయర్ ప్రశాంత్, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, కాంగ్రెస్‌లను నమ్మొద్దు



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** తెలంగాణ రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ నాయక త్వంలో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుటుందని, దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ అనేక సంక్షేమ పథకాలతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, మద్దూరు మండల తాజామాజీ ఎంపిటిసి, బిజెపి పార్టీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కూరెళ్ల రాజు పేర్కో న్నారు. మాజీ పార్లమెంట్ సభ్యులు, బిజెపి రాష్ట్ర నాయ కులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, తాజాగా తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ నివాసంలో మద్దూరు మండల తాజామాజీ ఎంపిటిసి, బిజెపి పార్టీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కూరెళ్ల రాజు మర్యాద పూర్వ కంగా కలసి పుష్ప గుచం అందించి శాలువాతో సన్మా నించి శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూరెళ్ల రాజు మాట్లాడుతూ... రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు అందరు సన్నద్ధం కావాలని పేర్కోన్నారు. ఇప్పటినుండే గ్రామాల్లోని ఇంటింటికి, గడపగడపకు బీజేపీ పార్టీ మోడీ సంక్షమ పథకాలను ప్రచారం చేయాలన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిద్దిపేట త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్ అన్నారు.మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి గ్రామం లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు.డ్రగ్స్ మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తును అందకారం చేసుకోకూడదని మాదక ద్రావ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు.మైనర్లు వాహనాలు నడ పరాదని విద్యర్థుల తల్లిదండ్రులు రోడ్డు భద్రత నియ మాలను పాటించి వాహనాలను నడపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు సహనాజ్ సుల్తానా,ఉపాధ్యాయులు,విద్యా ర్థులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**పోలీస్టేషన్ ఆవరణలో మొక్కలు నాటిన సిఐ**

పర్యావరణ కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాని త్రీ టౌన్ సిఐ విద్యాసాగర్ అన్నారు.ఏక్ షేడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట పట్టణ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో మొక్కలు నాటి తోటి సిబ్బందితో మొక్కలు నాటించారు.ఈ కార్య్ర మంలో ఎస్ఐ,కానిస్టేబుల్ సిబ్బంది తదితరులున్నారు.

# 'హుస్నాబాద్'లో బిజెపి, కాంగ్రెస్ పోటాపోటీ నిరసన



**ప్రజాపక్షం/అక్కన్నపేటః** యూరియా కష్టాలు అన్న దాతలను వెంటాడుతున్నాయి.రైతుల ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని ఎరువుల సరఫరా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు స్పష్టం చేసిన మరోవైపు రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచడానికి కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని చెబుతున్న రాష్ట్ర పాలనా యంత్రాంగం మాటలపై అన్నదాతలు ఆందో ళన చెందుతున్నారు. ఇప్పటివరకు పంటలకు అనుగు ణంగా యూరియా బస్తాలు సరఫరా అవుతున్నా యని,ప్రస్తుతం యూరియా కొరత లేదని అందుబా టులో వుందని జిల్లా పాలనాధికారులు సైతం తమ ప్రక టనల్లో పేర్కొంటున్నారు.కానీ సిద్దిపేట జిల్లా అక్కన్న పేట మండలంలో ఒక్కో రైతు ఒక్కో బస్తాని చొప్పున పాసుపుస్తకాల లెక్కన తీసుకెళ్తున్నారు.కానీ రైతులు తీసుకెళ్ళే బస్తాల లెక్కకు..అధికారుల లెక్కలకు పొంతన సరితూగడం లేదనే చెప్పాలి.మరోవైపు ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలు,ప్రైవేటు ఎరువుల దుకాణ డీలర్లు ఇదే అదునుగా భావించి యూరియా బస్తాలకు లింకులతో ఇతర పెస్టిసైడ్స్‌ని అంటగట్టడమే కాకుండా అధిక ధర లకు ఎరువులు పెస్టిసైడ్స్ విక్రయిస్తూ సొమ్ము చేసుకుం టున్నారు.ఇటాంటి ఘాతుకాలపై విజిలెన్స్ అధికారులు తనిఖీలను ముమ్మరం చేయాల్సి వుంది.

### యూరియా తిప్పలు.. పోటా పోటీ నిరసనలు..దిష్టిబొమ్మల దగ్ధం

హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాపితంగా యూరియా కొరతకు మీరంటే మీరే కారణమని కాంగ్రెస్,బీజేపీ పార్టీలు పోటా పోటీ ధర్నాలు చేశారు.సోమవారం రోజున కాంగ్రెస్‌ఆధ్వర్యంలో యూరియా కొరతకు బీజే పీ పార్టీనే కారణమని ధర్నా,రాస్తారోకో చేశారు.ప్రధాని మోదీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. రాష్ట్రానికి సరిపడా యూరియా అందించాలని కోరారు.తర్వాత మంగళ వారం రోజున బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. కానీ నిరసనల మధ్య రైతుల సమస్య ఇంకా అపరిష్కృతంగానే తాండవిస్తోంది.నిరస నలు మాని రైతాంగ గోడును పట్టించుకోవాలని అక్కన్న పేట మండల రైతులు మండిపడుతున్నారు.

## ఎరువుల కొరత ఇప్పడు ఎందుకు వచ్చింది..?

**ప్రజాపక్షం/,హుస్నాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో గత 11 ఏళ్లలో లేని యూరియా కొరత నేడు కాంగ్రెస్ పార్టీ నేతల చేతగాని పాలనతో కేంద్ర ప్రభుత్వంపై నిందలు ఎందుకు వస్తున్నరో వారి చిత్తశుద్దికే వదిలి వేస్తున్నట్లు పట్టణ బిజెపి అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు తెలి పారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలో ఏర్పటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యూరియను కాంగ్రెస్ నాయకలు యూరియనుకృత్రిమకొరత సృష్టంచి రైతులను మోసం చేస్తు కేంద్ర ప్రభుత్వం పై నిందలు వేస్తున్నరని అరోపిం చారు. రాష్ట్ర ప్రభుత్వం అడిగిన వెంటనే ఏప్రిల్ నెల నుండి సెప్టంబర్ నెల వరకు ఈ వర్షకాలనికి సరిపడ యూరియా కేంద్రం ప్రభుత్వం అందించిన అధికార పార్టీ నేతలు కృత్రిమ కొరతను సృష్టంచి రైతులను మోసం చేస్తు అయోమయానికి గురి చేస్తున్నారని అరో పించారు.ఇప్పటికైన మంత్రి పొన్నంప్రభాకర్ యూరి య కొరతను తీర్చి రైతులకు సహకరించాలని సూచిం చారు.పట్టణ ఉపాధ్యక్షుడు నాగార్జున్, వెంకటేశ్, రాజెంద్ర,బొప్పిశెట్టిసాయిరాం, రాజు, తోట సమ్మయ్య, రవిందర్ , అనంతస్వామి, నరేశ్ పాల్గోన్నారు.

## యూరియాపై కొరత లేదని..కాంగ్రెస్ ధర్నాలు చేయడం సిగ్గుచేటు



**ప్రజాపక్షం/అక్కన్నపేటః** రాష్ట్రంలో యూరియా కొరత లేదని.. స్వయాన రాష్ట్ర మంత్రులే మీడియా సాక్షిగా చెబుతుంటే స్థానిక నేత లేమో ధర్నాలు చేయడం విడ్డూరంగా వుందని బీజేపీ మండలాధ్య క్షుడు రామంచ మహేందర్‌రెడ్డి అన్నారు.మంగళవారం బీజేపీ శ్రేణుల ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడళి వద్ద యూరియా సరఫరాలో రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ దిష్టిబొమ్మ దగ్దం చేశారు. రైతులకు అవసరాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుచూపుతో వ్యవ హరించి యూరియా నిర్ధారించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.ఒకవైపు రాష్ట్ర మంత్రులే యూరియా కొరత లేదని వెల్ల డిస్తుంటే..స్థానిక కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. దేశంలో అన్నీ వర్గాల సంక్షే మమే ధ్యేయంగా ప్రధాని మోదీ పాలన ఆదర్శంగా నిలుస్తోంద న్నారు.బీజేపీ పాలనలో రైతాంగంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న దేశ ప్రధానిపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండి స్తున్నామన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి అగమ్యగోచ రంగా నెలకొందని ,ప్రజాపాలనతో సంక్షేమాన్నీ గాలికొదిలేసారని విమర్శించారు.ఎన్నికల హామీలను విస్మరించి,అబద్దపు హామీలతో గద్దెనెక్కి రైతన్నలను నట్టేట ముంచిందని దుయ్యబట్టారు.ఈ కార్యక్ర మంలో పార్టీ శ్రేణులు జనగామ వేణుగోపాల్‌రావు,కర్ణకంటి నరేష్,చెరుకు సంపత్,మడక రవికుమార్,నునావత్ మోహన్‌నా యక్,గుగులోతు తిరుపతి,రైనా నాయక్,కళ్యాణ్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య నివారణకు కృషి చేయాలి

**ప్రజాపక్షం/బెజ్జంకి:**పర్యావరణ కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్ఐ బి.సౌజన్య సూచించారు.సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి ఉద్యోగి ఒక మొక్క నాటాలని కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.ఈ సంధర్భంగా వారు మాట్లా డుతూ వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు విధిగ ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని అంతే కాకుండా నాటిన మొక్కను సంరక్షించా లని అప్పుడే భవిష్యత్ తరాలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించగలమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## ఈ ఏడాదే ఎందుకొచ్చింది?

**ప్రజాపక్షం/కొహెడః** కొహెడ మండల కేంద్రంలో బిజెపి నాయకులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు జాలిగం రమేష్ మాట్లాడుతూ వాన కాలం పంటలకు గతేడాది సెప్టెంబర్ 8 వరకు 8.05 మెట్రిక్ టన్నుల యూరియా కొనుగోలు జరిగినప్పుడు రాని యూరియా కొరత ఈ ఏడాది వానకాలం పంటలకు సెప్టెంబర్ ఎన మిది వరకు 8.23 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు జరిగిందని, ఇంకా 25వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ ఉందని కాంగ్రెస్ ఎందుకు రైతులకు యూరియా అందించలేకపోతున్నారో రైతులకు సమాధానం చెప్పవల్సింది పోయి, నరేంద్ర మోడీ పై కేంద్ర ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం సాగించడమే ప్రజాపాలననా అని ప్రశ్నిం చారు.వ్యాపారులతో కాంగ్రెస్ నాయకులు కుమ్మకై బ్లాక్ మార్కెట్ ద్వారా యూరియా విక్రయాలు సాగిస్తున్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగేనే ఇస్తానని చెప్పిన హామీలు వృద్ధులకు వింతతువులకు నాలుగు వేలు, వికలాంగులకు ఆరు వేలు పింఛన్ పెంపు, మహిళలకు 2500, పెళ్ళైయిన అమ్మాయికి తులం బంగారం, ఒక లక్ష రూపాయాలు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇలా ఎన్నో హామీలను విస్మరించి ప్రజలు దుమ్మెత్తిపోస్తున్న ఈ తరు ణంలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను కప్పి పుచ్చుకోవడానికే ప్రజల దృష్టిని మళ్ళించేందుకు కేంద్ర ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం సాగించేందుకు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల విధానాన్ని ప్రజలు లోతుగా ఆలోచించాలని కోరారు. బిజెపి నాయకులుఖమ్మంవేంకటేశం,మ్యాకాల చంద్రశేఖర్ రెడ్డి, పిల్లి నర్సయ్య, గుగ్గిళ్ల శ్రీనివాస్, మ్యాకాల రజినీకాంత్ రెడ్డి, బండ జగన్, మ్యాకాల సురేందర్‌రెడ్డి, రామంచ రాంచంద్రరెడ్డి, కక్కర్ల దామోదర్, కంది సత్యనారయణరెడ్డి, చేపూరి తిరుపతి, నాగు అజయ్, ఉన్నారు.